SL. No. : X

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 64 ]
Total No. of Questions : 64 ]

**CCE PF**
**CCE PR**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L** **Code No. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
# Subject : First Language — TELUGU

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ + ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Fresh + Private Repeater)**

ದಿನಾಂಕ : 30. 03. 2017 ] [ Date : 30. 03. 2017

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125 ] [ Max. Marks : 125

విద్యార్థులకు సాధారణ సూచనలు :

1. ఈ ప్రశ్నపత్రిక 64 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమెనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివెపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివెపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పెభాగంలో సూచించడమెనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

Tear here



https://www.karnatakaboard.com/

## భాగం - ఎ

### (గద్యము, పద్యము)

ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : $16 \times 1 = 16$

1. రామాయణంలో 'ఆనెగొంది'ని ఏమని పిలిచేవారు ?
2. ఇందు బింబానన ముఖంపై చీకటి ఏమి చేసింది ?
3. 'కన్నీరొలుకంగ నామె కనలి వచించెన్'. ఆమె ఎవరు ?
4. వజ్రనాభుడు ఎవరిపైన దండెత్తాడు ?
5. శకుంతల భర్త ఎవరు ?
6. కణ్వుడు ఎలాంటి తపస్వి ?
7. మొట్ట మొదటి భారతీయ విమాన చోదకుడెవరు ?
8. వాణిజ్యవేత్త ఎలాంటివాడు ?
9. రేపు మీద చూపున్నది ఎవరికి ?
10. వాతావరణానికి సంబంధించిన సామెత ఏది ?
11. కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్తి దేనికి లభించినది ?
12. ఎలాంటి భూషణం నిజమైన భూషణం ?
13. ఏయే చికిత్సలో రైతు నేర్పరి ?
14. తండ్రి మాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు ?
15. పాండవులలో భీముడు ఎలాంటివాడు ?
16. బ్రహ్మాది సురులకు రాముడెలా కన్పించాడు ?

కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : $16 \times 2 = 32$

17. మొదటి భారతీయ రోదసీ యాత్రికుడెవరు ? అతడు ఏ దేశం తరపున రోదసీ యాత్ర చేశాడు ?
18. స్వయం ఉపాధి కల్పనలో ఎన్ని దశలున్నాయి ? అవి ఏవి ?
19. ఏవి ఉత్తరోత్తరం బలీయాలు ?



https://www.karnatakaboard.com/

20. 'సామెత' అనే మాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువబడుతున్నవి ?

21. భారతీయ జ్ఞానపీఠ సంస్థను ఎవరు, ఎప్పుడు స్థాపించారు ?

22. 'పెద్దలమాట చద్దిమూట' అని ఎందుకంటారు ?

23. 'గంగా తుంగలు' ఏ విధంగా సమాన గౌరవాన్ని పొందాయి ?

24. ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి ?

25. కర్ణునికి ఏది ఇంద్రజాల మనిపించింది ?

26. రైతులో త్రిమూర్తుల రూపం ఎలా దాగి ఉంది ?

27. రసజ్ఞత లేని వాని చదువు ఎలా నిరర్థకం ?

28. ఎలాంటి చావును పొందాలని ఆవు అన్నది ?

29. ఫల్గునుడు ఎలాంటి బాధలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు ?

30. రైతులకు ఇష్టమైన ఆటలు ఏవి ?

31. కంబారగారి రచనలు ఏయే భాషలలోనికి అనువదించబడ్డాయి ?

32. కత్తిని వీరమ నాయనికి ఇస్తూ రాయలు ఏమన్నాడు ?

**కింది వానికి సందర్భములను వివరించండి :** 6 × 3 = 18

33. గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.

34. మీరెల్ల నా చేతిలోని వార చెప్పనేల.

35. 'ధనమూల మిదం జగత్'

36. గుణములే పూజా స్థానములు ప్రభూ!

37. ఎటుల వన్నియ దెచ్చెదో నాకు పుత్రికా.

38. పుట్టి బుద్ధెరిగిన నాటి నుండి కలలు కనింది.

**కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** 2 × 3 = 6

39. శ్రీ దేవులపల్లి రామానుజ రావు

40. ఎఱ్ఱాప్రెగ్గడ



https://www.karnatakaboard.com/

41. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : 1 × 4 = 4

ఆపదలందు ధైర్యగుణ ...............................................

...........................................................................

...........................................................................

........................................................... సజ్జనాళికిన్.

*లేదా*

తనకున్‌గాని ధనంబదేల ...............................................

...........................................................................

...........................................................................

.......................................... గిరీశా! యీశానసోమేశ్వరా!

42. కింది పద్యాన్ని చదివి సారాంశమును రాయండి : 1 × 4 = 4

ఓహో, కృషీవల! ఓ కష్టజీవి!
పడదున్ని వేయుమా పల్లేరు పొదలు!
పరికించి తీయుమా మెరక పల్లములు
పండించి పోయుమా గుండె పండుగలు!

కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :
2 × 4 = 8

43. ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలేమిటి ?

*లేదా*

'వాత్సల్యం' - పాఠం సారాంశాన్ని రాయండి.

44. కౌరవ పాండవుల మధ్య కలహం ఎలా ఆరంభమైంది ?

*లేదా*

నాగలోకంలో భీమునికి కల్గిన సత్కారాన్ని వివరించండి.



https://www.karnatakaboard.com/

45. ఈ కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి : 4 × 1 = 4

భూమి సూర్యుడికి పుట్టింది. ఆ నాటి నుంచి ఈ నాటి వరకు భూమిని, జీవ జలాన్ని సూర్యుడు పుత్ర వాత్సల్యంతో చూసుకొనుచున్నాడు. ఆహారం, నీరు, వెలుగు, వేడి అనేవి జీవులు జీవించడానికి నిత్యావసరం. వీనిలో ఏ విధంగానైనా, ఏ రకంగానైనా పరిశీలిస్తే జీవుల మనుగడకు మూలాధారం సూర్యుడు. ఈ విషయాన్ని గ్రహించయినా, గ్రహించకుండా అయిన ఆది మానవుడు సూర్యుడిని మొక్కేవాడు. ఎన్నియుగాలు మారినా, ఎన్ని మతాలు మారినా, ఎన్ని సిద్ధాంతాలు మారినా నాటి నుంచి నేటి వరకు మనల్ని కాపాడుతున్నది, పోషిస్తున్నది సూర్యుడే. జీవులకు వెలుగు, వేడి సూర్యుడి నుంచి మాత్రమే లభిస్తుంది.

ప్రశ్నలు :

అ) సూర్యుడి నుంచి జీవులకు ఏది లభిస్తుంది ?

ఆ) భూమి ఎవరికి పుట్టింది ?

ఇ) సూర్యుడు ఎవరిని పుత్రవాత్సల్యంతో చూసుకొనుచున్నాడు ?

ఈ) సూర్యుడు ఎవరి మనుగడకు మూలాధారం ?

## భాగం - బి

## (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు)

ఈ కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 10 × 1 = 10

46. 'యశము' — ఈ పదానికి అర్థం

(ఎ) కీర్తి (బి) ప్రేమ

(సి) అనురక్తి (డి) తాల్మి

47. హయం, తురగం, అశ్వం — అను పదమునకు పర్యాయ పదం

(ఎ) ఏనుగు (బి) గుర్రము

(సి) సింహము (డి) పులి



https://www.karnatakaboard.com/

48. హస్తం, మిక్కిలి, తొండం — అను పదమునకు నానార్థ నిచ్చు పదం

(ఎ) వరము (బి) తరము

(సి) కరము (డి) నరము

49. 'దీపం' — పదమునకు వికృతి పదం

(ఎ) దాపు (బి) దాచు

(సి) దువ్వు (డి) దివ్వె

50. ఆకాశం, గగనం, అంబరం, సంబరం — వీటిలో గుంపుకు చెందని పదం

(ఎ) ఆకాశం (బి) గగనం

(సి) అంబరం (డి) సంబరం

51. 'రణాంకితము' — ఇది ఈ సంధియగును

(ఎ) గుణ సంధి (బి) సవర్ణదీర్ఘ సంధి

(సి) ఉకార సంధి (డి) అకార సంధి

52. 'సుఖ సంతోషాలు' — ఇది ఈ సమాసం

(ఎ) ద్వంద్వ సమాసం (బి) ద్విగు సమాసం

(సి) బహువ్రీహి సమాసం (డి) కర్మధారయ సమాసం

53. వలన, కంటె, పట్టి — ఈ విభక్తి యొక్క ప్రత్యయం

(ఎ) తృతీయా విభక్తి (బి) చతుర్థీ విభక్తి

(సి) పంచమీ విభక్తి (డి) షష్ఠీ విభక్తి

54. చంపకమాల వృత్తములో — ఈ గణములు వచ్చును

(ఎ) మ, స, జ, స, త, త, గ (బి) న, జ, భ, జ, జ, జ, ర

(సి) భ, ర, న, భ, భ, ర, వ (డి) స, భ, ర, న, మ, య, వ

55. 'వేడుక' — ఈ పదమునకు రూపాంతర పదం

(ఎ) వేడ్క (బి) వేడు

(సి) వాడు (డి) వాడుక



https://www.karnatakaboard.com/

కింది వాటికి పద సంబంధాలను రాయండి : 4 × 1 = 4

56. ఆ, ఈ, ఏ లు : త్రికములు :: ఏ, ఓ, ఆర్ లు : ......................... .

57. రామాయణం : కాండలు :: మహాభారతం : ......................... .

58. క, చ, ట, త, ప - లు : పరుషములు :: గ, జ, డ, ద, బ - లు : ......................... .

59. హితం × అహితం :: ధర్మం × ......................... .

60. ఈ కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3

వారిజనేత్ర యేనిపుడు వచ్చుచు నుండి యలౌకికాద్భుతా

61. ఈ కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి : 1 × 3 = 3

పంపా సరోవరం పద్మాల కాంతిచేత రతనాల కంబళము వలె కనబడుచున్నది.

## భాగం - సి

### (సామెత, లేఖ మరియు వ్యాసం)

62. కింది సామెతలలో ఒక దానిని వివరించండి : 1 × 3 = 3

'సాధనమున పనులు సమకూరు ధరలోన.'

*లేదా*

'చిత్త శుద్ధిలేని శివ పూజ లేలరా.'

63. ఈ కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి : 1 × 5 = 5

మీ గ్రామమందు మంచి నీటి సౌకర్యమును కల్పించవలసినదిగా కోరుతూ మీ గ్రామాధికారికి లేఖ రాయండి.

*లేదా*

మీ పాఠశాలలో జరుపుకొన్న 'బాలల దినోత్సవ'మును గూర్చి మిత్రునికి లేఖ రాయండి.

64. ఈ కింది వానిలో ఏదేని ఒక వ్యాసమును రాయండి : 1 × 5 = 5

* పర్యావరణం - పరిరక్షణ
* కంప్యూటర్ - ప్రయోజనాలు
* గ్రంథాలయాలు



https://www.karnatakaboard.com/

https://www.karnatakaboard.com/